# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 24.05.2025 | 24 క్యారెట్లు 87,215.00 | కిలో వెండి 1,07,680.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:203

www.vishalabharati.com





## తొమ్మిది నెలల చిన్నారికి కరోనా

- వరుసగా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదు
- ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉంటుంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కరోనా మహమ్మారి మరోసారి పంజా విసురుతున్నది. ఇటీవల వరుసగా కేసులు నమోదవుతున్నాయి. కర్నాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలోనూ కేసులు నమోదయ్యాయి. అయితే, కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిది నెలల చిన్నారికి కరోనా సోకినట్లు ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. హొస్కోటే ప్రాంతానికి చెందిన

..మిగతా 2 లో



# కేసీఆర్ చుట్టూ దెయ్యాలు

### నా లేఖ లీక్ వెనుకకు ఎవరో కుట్ర

- కేసీఆర్ కూతురిగా నా పరిస్థితే ఇలా ఉంటే
- ఇతరుల పరిస్థితి ఏంటి..? చర్చ జరగాలి
- లేఖలో ఎలాంటి వ్యక్తిగత ఎజెండా లేదు
- అందరూ అనుకుంటున్నదే రాశా
- కోవర్టులను పక్కకు పెట్టి ముందుకెళ్తే పార్టీ బాగుపడుతుంది
- లేఖతో కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లుగా బీజేపీ,కాంగ్రెస్
- కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుంది
- అమెరికా పర్యటన అనంతరం హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

*దేవుడు కేసీఆర్ చుట్టూ దెయ్యాలు, కోవర్టులు, కుట్ర అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన లేఖను కుట్రపూరితంగా బయటపెట్టారని, కేసీఆర్ కుమార్తెగా తన పరిస్థితే ఇలా ఉంటే పార్టీలో ఇతరుల పరిస్థితి ఏమిటో చర్చ జరగాలని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ బాగుపడుతుందని, కోవర్టులను తప్పించుకొని ముందుకెళ్లాలని సూచించారు*

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు జాగృతి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. గతంలో రాసినట్లే రెండు వారాల క్రితం లేఖ రాశానని అందులో ఎలాంటి వ్యక్తిగత ఎజెండా లేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. అందరూ అనుకుంటున్న, చెప్తున్న

..మిగతా 2 లో






## హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్‌ను గుర్తిస్తున్నాం

- గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంపై విచారణ కొనసాగుతోంది
- ప్రభుత్వం కమిటీని నియమించింది
- నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు
- డీజీపీ జితేందర్

..మిగతా 3 లో



## అభివృద్ధిలో ఈశాన్య రాష్ట్రాలు

- మా ప్రభుత్వ లక్ష్యం కూడా అదే
- ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదు
- రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో
- ప్రధాని నరేంద్రమోదీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా పూరోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రసంగించారు. ఈ ఈవెంట్కు ఈశాన్య రాష్ట్రాల

..మిగతా 2 లో

### రాష్ట్ర అభివృద్ధికి

## కేంద్ర సాయం కోరుతాం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అభివృద్ధి.
- జహీరాబాద్ నిమ్జ్ కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుదాం
- మెదక్ అంటే ఇందిరమ్మ,ఇందిరమ్మ అంటే మెదక్
- పటాన్‌చెరు ప్రాంతం మినీ ఇండియాలాంటిది
- సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి



*రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర సాయం తీసుకుంటామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అభివృద్ధిని సాధించగలమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్లో శుక్రవారం రేవంత్ రెడ్డి పర్యటించారు. మెదక్ అంటే ఇందిరమ్మ, ఇందిరమ్మ అంటే మెదక్ అని, ఇక్కడి ప్రజలను కాంగ్రెస్ ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని అన్నారు. జిల్లాలోని పస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ నిమ్జ్ కోసం భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం ప్రకటించారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ నిలవాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి అవసరం

..మిగతా 2 లో

## బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలి

- యాప్‌లపై సుప్రీంలో కేఏ పాల్ పిటిషన్.
- యాప్‌ల ద్వారా జూదానికి ప్రోత్సహం
- యువత జీవితాలు నాశనమవుతున్నాయి
- యాప్స్ కారణంగా యువతలో ఆర్థిక సమస్యలు, మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు
- విచారణ సమయంలో సచిన్ పేరు ప్రస్తావన



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ నేత కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంలో స్పందన చెప్పాలని కేంద్రానికి సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్ కారణంగా పిల్లలను కోల్పోయిన లక్షలాది మంది పిల్లల తరఫున కోర్టుకు వచ్చానని కేఏ పాల్ పేర్కొన్నారు. ఆన్‌లైన్,

..మిగతా 2 లో

## కాంగ్రెస్ లో అంతర్గత కుమ్ములాట

- రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారు
- ఎన్డీఏ ప్రభుత్వం ఈసారైనా చర్యలు తీసుకుంటుందా? లేదా
- నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



..మిగతా 2 లో

## కవిత కాంగ్రెస్ వదిలిన బాణం

- ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ అస్త్రం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు..
- తెలంగాణను విఫలం చేశాయి
- హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. ఆ క్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. డాడీకి

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
24.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



### నేడే పాలిసెట్ రిజల్ట్స్ .. - ఉదయం 11 గంటలకు విడుదల

విశాల భారతి, స్టేట్ బ్యూరో:

ఈనెల 13న నిర్వహించిన పాలిసెట్ ఫలితాల విడుదల రంగం సిద్ధమైంది. ఈ పరీక్ష ఫలితాలను శనివారం ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలంగాణ సాంకేతిక విద్య, శిక్షణఎస్బీటెట్ కార్యదర్శి బి. శ్రీనివాస్ ఓ ప్రకటనలో వెల్లడించారు. హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్లోని సాంకేతిక విద్యాభవన్లో ఈ ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. పాలిసెట్ 2025కు 92.64 శాతం మంది హాజరైన విషయం తెలిసిందే. దీనికి మొత్తం 1,06,716 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 98,858 మంది పరీక్ష రాశారు. విద్యార్థులు తమ ఫలితాలను Results.eenadu.net లో తెలుసుకోవచ్చు. ఈ పాలిసెట్ ద్వారా తెలంగాణలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్లను భర్తీ చేస్తారు.

# కేసీఆర్ చుట్టూ దెయ్యాలు

తరువాయి భాగం

విషయాలనే తాను లేఖలో రాసినట్లు వివరించారు. అంతర్గతంగా రాసిన లేఖ బయటకు రావడం కుట్రపూరితమేనని, నాయకుడికి రాసిన లేఖ బహిర్గతమైందంటే దానికి వెనక ఎవరున్నారో ఆలోచించుకోవాల్సి ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. తన పరిస్థితే ఇలా ఉంటే ఇతరుల పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్ను కవిత దేవుడిగా అభివర్ణించారు. ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలు ఉన్నాయని ఆమె పెను సంచలనం సృష్టించారు. కోవర్టులను పక్కకు పెట్టి ముందుకెళ్తే పార్టీ బాగుపడుతుందని ఆమె చెప్పారు. కేసీఆర్ తమ నాయకుడని, ఆయన నాయకత్వంలోనే తెలంగాణ బాగుపడుతుందని అన్నారు. లేఖ బయటకు రాగానే కాంగ్రెస్, బీజేపీలు కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు సంబరపడుతున్నాయని కానీ అంత సీన్ లేదని చెప్పుకొచ్చారు. ఆరెండు పార్టీలు తెలంగాణకు చేసిందేమీ లేదని విమర్శలు చేశారు.

ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు గులాబీ పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఏకంగా పార్టీ అధినేత కేసీఆర్ కుమార్తె స్వయంగా తనపైనే కుట్ర చేశారని మాట్లాడటం మామూలు విషయం కాదని, పార్టీలో ఏదో జరుగుతోందంటూ ఇన్నాళ్లుగా వచ్చిన ఊహాగానాలు ఇప్పుడు బలపడటం కాదు, త్వరలో కచ్చితంగా ఏదో జరుగుతుందన్న సంకేతాలు కచ్చితంగా కనిపిస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. దెయ్యాలు, కుట్ర అంటూ కవిత ఎవరిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారన్న అంశంపై ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. కేసీఆర్ కుమార్తెపై కుట్ర ఎవరు చేస్తారు, ఎవరికి ఆ అవసరం ఉంటుంది? పరిస్థితులు అంత దూరం ఎందుకు వచ్చాయి? ఇలా ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రెండు, మూడు రోజుల్లోనే కవిత మరోమారు మీడియా ముందుకు వచ్చి మరిన్ని అంశాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయని అనుచరులు అంటున్నారు.

# తొమ్మిది నెలల చిన్నారికి కరోనా

తరువాయి భాగం

ఈ చిన్నారిని ఆరోగ్య సమస్యలతో మొదట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం కలాసిపాల్యలోని వాణి విలాస్ ఆసుపత్రికి తీసుకువచ్చారు అక్కడ గురువారం కొవిడ్ పరీక్షలు చేయగా.. పాజిటివ్‌గా తేలిందని కర్నాటక కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హర్ష్ గుప్తా తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. కర్నాటక పొరుగు రాష్ట్రమైన కేరళలో కేరళ భారీగా పెరుగుతున్నాయి. మే నెలలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 182 కొత్త కేసులు నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. అందరూ కొవిడ్ నిబంధనలు పాటించాలని ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ సూచించారు. జిల్లాల వారీగా చూస్తే, కొట్టాయం జిల్లాలో అత్యధికంగా 57 కేసులు నమోదగా.. ఎర్నాకుళంలో 34,తిరువనంతపురంలో 30 కేసులు వెలుగు చూశాయి.

# అభివృద్ధిలో ఈశాన్య రాష్ట్రాలు

తరువాయి భాగం

ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలతో పాటు తదితరులు హాజరయ్యారు.గతంలో ఈశాన్య ప్రాంతం అంటే బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరుగా ఉండేదని, దానివల్ల యువత చాలా అవకాశాలు కోల్పోయారని నరేంద్ర మోదీ అన్నారు. అయితే గత దశాబ్ద కాలంలో నార్త్‌ఈస్ట్ యువత హింసను వదిలిపెట్టారని తెలిపారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు.

కాగా, ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా చేయడం, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలను ఒకే వేదిక వస్తారని చెప్పారు.

పలు రోడ్షోలు, రాష్ట్ర స్థాయి రౌండ్ టెబుల్ సమావేశం వంటి ప్రీసమిట్ కార్యక్రమాల తర్వాత ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిఖరాగ్ర సమిట్లో మంత్రుల సమావేశాలు, బిజినెస్ టు గవర్నమెంట్ సెషన్స్, బిజినెస్ టు బిజినెస్ మీటింగ్స్ పాలసీ ఎగ్జిబిషన్లు వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు.

పర్యటకం, వ్యవసాయఆహార ప్రాసెసింగ్ అనుబంధ రంగాలు, వస్త్రాలు, చేనేత, హస్తకళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, సమాచార సాంకేతికత సమాచార సాంకేతికత ఆధారిత సేవలు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఇంధనం, వినోదం, క్రీడా రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఈ సమిట్ ప్రధానంగా దృష్టి సారించింది.

# బీజేపీతో, బీఆర్‌ఎస్ చీకటి ఒప్పందం

- కవిత లేఖతో అది నిర్ధారణ
- జిల్లాలో కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి
- మంత్రి పొన్నం ప్రభాకర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీజేపీతో, బీఆర్‌ఎస్ చీకటి ఒప్పందం తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని, కవిత లేఖతో అది నిర్ధారణ అయిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన కరీంనగర్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ గతంలో బీజేపీతో బీఆర్‌ఎస్ ఎందుకు స్నేహంగా ఉందని కాంగ్రెస్ అడిగితే రాజకీయం అన్నారన్నారని, ఇప్పుడు ఆ పార్టీ అధినేత కూతురే ఈ విషయంపై ప్రశ్నిస్తోందన్నారు. ఎమ్మెల్సీ కవిత నేరుగా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడిపై లేఖ ద్వారా విమర్శలు చేశారని, వీటికి ఆ పార్టీ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్‌ఎస్ వేర్వేరు కాదని తాము ముందు నుంచీ చెబుతున్నామని, నేడు కవిత రాసిన లేఖలో అది నిజమని తేలిందన్నారు. బీజేపీ నాయకత్వం కూడా దీనికి సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కేసీఆర్ సూచన మేరకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌ని తొలగించి కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కవిత లేఖలోని అంశాలపై చర్చను డైవర్షన్ చేసేందుకే కేటీఆర్ చిట్‌చాట్ చేసి కాంగ్రెస్‌పై విమర్శలు చేశారన్నారు.కరీంనగర్‌లో శాతవాహన యూనివర్సిటీకి లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల తీసుకొచ్చామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొచ్చామని, డంప్ యార్డ్ తొలగించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజల సమస్యలు పరిష్కరించవచ్చని, స్థానిక శాసన సభ్యుడు గంగుల కమలాకర్ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందన్నారు. గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ పేరుతో వందల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టిందని, ఆ బిల్లులను తామే చెల్లిస్తున్నామన్నారు. మిగతా నియోజకవర్గాల మాదిరిగానే కరీంనగర్‌లో కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, బద్దిపల్లిలో ఎనిమిది వేల ఇళ్లు కట్టించామని, పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం పనులు పూర్తి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సాయం కోరుతాం

తరువాయి భాగం



అయిన నిధులు మంజూరు చేస్తామని, నారాయణ్‌ఖేడ్ అభివృద్ధికి ప్రత్యేక సమీక్ష నిర్వహించి అవసరం అయిన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందని రేవంత్ రెడ్డి అన్నారు. సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా అమలు చేశామని తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామని, అదానీ, అంబానీలతో పోటీపడి వ్యాపారం చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర సాయం తీసుకుంటామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అభివృద్ధిని సాధించగలమని సీఎం పేర్కొన్నారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని, ఎవరేం అనుకున్నా తనకు ఇబ్బంది లేదని, చక్కెర పరిశ్రమ కోసం సహకార సంఘం ఏర్పాటు చేసుకుంటే నిమ్జ్‌లో 100 ఎకరాలు కేటాయించడంతో పాటు నిధులు కూడా మంజూరు చేయిస్తామని తెలిపారు."జహీరాబాద్ నిమ్జ్ కోసం భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. నారాయణ్‌ఖేడ్ అభివృద్ధికి ప్రత్యేక సమీక్ష నిర్వహించి అవసరం అయిన నిధులు కేటాయిస్తాం. పటాన్‌చెరు ప్రాంతం మినీ ఇండియాలాంటిది. ఈ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగింది.

అంతకుముందు జహీరాబాద్లో పర్యటించిన రేవంత్ రెడ్డి హుగ్గెల్లి కూడలిలో బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. మాచునూరులో కేంద్రీయ విద్యాలయం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్ చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణంలో రూ.494.67 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అక్కడ మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో అంతర్గత కుమ్ములాట

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు ఈడీ బయట పెట్టడంతో సీఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదికగా ఈనమోదు చేసిన ఛార్జిషీట్లో సీఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని పేర్కొన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు రూ.వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందన్న ఆయన, రూ.వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సీఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా రూ.వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. రూ.వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఈడీ కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని, దర్యాప్తు సంస్థలు కూడా ఇప్పుడు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఈసారైనా రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకుంటుందా, లేక అమృత్ స్కామ్, ఆర్ఆర్ ట్యాక్స్, పౌర సరఫరాల స్కామ్ తరహాలోనే వదిలిపెడతారా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న అని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి పొంగులేటి తరహాలో చీకట్లో బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుంటారా? అని వ్యాఖ్యానించారు. ఈడీ, కేవలం ఛార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా? లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా అని కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్ర కాంగ్రెస్లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సీఎం కుర్చీ ఎప్పుడు కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని పేర్కొన్నారు.ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి, అటెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్లేనని వ్యాఖ్యానించారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగు చూస్తున్నాయన్నారు

# కవిత కాంగ్రెస్ వదిలిన బాణం

తరువాయి భాగం

రాసిన లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ప్రజలను బీజేపీ జైలుకు పంపదన్నారు. చట్టం మాత్రమే పంపుతుందని చెప్పారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు.అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజవ్యక్తుల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.ఒకటయ్యారని

# బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలి

తరువాయి భాగం

ఆఫ్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని.. లేకపోతే నియంత్రించాలని కేఏ పాల్ పిటిషన్‌లో కోరారు. ఈ యాప్‌ల ద్వారా జూదాన్ని ప్రోత్సహిస్తున్నారని.. యువత జీవితాలు నాశనమవుతున్నాయని పేర్కొన్నారు. 25 మందికి పైగా బాలీవుడ్, టాలీవుడ్ నటులతో పాటు ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇందులో పాల్గొన్నారని.. ఎఫ్ఐఆర్‌లు దాఖలైనట్లుగా పేర్కొన్నారు. యువతను బెట్టింగ్ యాప్స్ తప్పుదారి పటిస్తున్నాయన్న ఆయన.. వారిని ఆర్థికంగా, మానసికంగా నాశనం చేస్తున్నాయన్నారు. యాప్స్‌ని ప్రమోట్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. యాప్స్ కారణంగా యువతలో ఆర్థిక సమస్యలు, మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు పెరిగాయని.. సమాజంలో జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం వారి జీవించే హక్కును కోల్పోతున్నారని.. తాను ఇక్కడికి (కోర్టుకు) లక్షలాది మంది పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల తరఫున ఉన్నానన్నారు. పొగాకు ఉత్పత్తుల తరహాలోనే బెట్టింగ్ గురించి ఎలాంటి హెచ్చరికలు, అవగాహన లేదన్నారు. అయితే, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేఏ పాల్ టీమిండియా దిగ్గజ క్రికెట్ సచిన్ టెండూల్కర్ పేరును ప్రస్తావించారు. 'క్రికెట్ దేవుడు ఆమోదిస్తే.. ప్రజలు ఇది సరైందేనని అనుకుంటారు' అని పేర్కొనగా.. జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. 'ఐపీఎల్ చూడడం పేరుతో బెట్టింగ్ జరుగుతోందని ఆయనకు తెలుసు.. అయితే కేంద్రం ఏం చేస్తుందో తాము అడుగుతాం' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేంద్రానికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. పిటిషన్ సాఫ్ట్‌కాపీని అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌కు ఇవ్వాలని సూచించింది. అవసరమైతే రాష్ట్రాలకు కూడా తరువాత నోటీసులు జారీ చేయవచ్చని ధర్మాసనం పేర్కొంది

# రాజీవ్ యువ వికాసం

- తొలి విడతలో రూ.లక్షలోపు రుణాల మంజూరు
- తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- పథకానికి 16.23 లక్షల మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తు
- జూన్ 2వ తేదీన అర్హులైన 5 లక్షల మందికి మంజూరు పత్రాల జారీ
- యువవికాసం పథకం కోసం నెలకు రూ.2,000 కోట్ల చొప్పున 3 దఫాలుగా రూ.6,000 కోట్లు విడుదల

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాజీవ్ యువ వికాసం పథకం కింద తొలి విడతలో భాగంగా రూ.లక్షలోపు రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 2వ తేదీన అర్హులైన 5 లక్షల మందికి మంజూరు పత్రాల జారీలో భాగంగా కేటగిరీ 1, 2 యూనిట్లను కేటాయించనుంది. వీటిలో అర్హులైన 1.32 లక్షల మంది లబ్ధిదారులకు పథకాన్ని వెంటనే అమలు చేసేందుకు రూ.1,100 కోట్ల డబ్బు అవసరమని లెక్కకట్టింది. ఈ రెండు కేటగిరీలకు సంబంధించిన లబ్ధిదారులకు తొలి విడతలో ప్రాధాన్యమివ్వాలని, మిగతా కేటగిరీలకు 2, 3 విడతల్లో స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేయాలని భావిస్తోంది. ఈ పథకం కింద కేటగిరీల వారీగా వచ్చిన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా యూనిట్లు మంజూరు చేసేందుకు వివిధ సంక్షేమ శాఖలు కార్యాచరణను సిద్ధం చేస్తున్నాయి.

కేటగిరీ 1, 2 రుణాలకు తక్కువ దరఖాస్తులు : రాజీవ్ యువ వికాసం పథకానికి 16.23 లక్షల మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెలాఖరుకు జిల్లా మంత్రుల అనుమతితో కలెక్టర్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయనున్నారు. యువవికాసం పథకం కోసం నెలకు రూ.2,000 కోట్ల చొప్పున 3 దఫాలుగా రూ.6,000 కోట్లు ఖర్చు చేయాలని సర్కారు నిర్ణయించింది. కేటగిరీ 1 యూనిట్లు మినహా మిగతా కేటగిరీ 2, 3, 4 యూనిట్లకు బ్యాంకు లింకేజీ మస్ట్. కేటగిరీ 1, 2 లోన్లకు దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. ఈ రెండింటి కింద ప్రభుత్వం 2.8 లక్షల మంది అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలని అంచనా వేసింది. ఇందుకోసం తొలివిడతలో రూ.2 వేల కోట్లు అవసరమని లెక్కించింది. కేటగిరీ 1 కింద రూ.50 వేల లోపు రుణాలను 100 శాతం గ్రాంటుగా ఇస్తోంది. కేటగిరీ 1లో 1.58 లక్షల మందికి ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ దరఖాస్తులు 39,401 మాత్రమే వచ్చాయి. కేటగిరీ 2లో రూ.50 వేలు రూ.లక్షలోపు 1.22 లక్షల మందికి ఇవ్వాలని అంచనా వేయగా కేవలం 93,233 మంది మాత్రమే దరఖాస్తు చేశారు. ఇటీవల జరిగిన సమీక్షలో ఈ 2 కేటగిరీల్లో అర్హులైన లబ్ధిదారులందరికీ వెంటనే రుణాలివ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
24.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారెడ్డి



**కోదాడ, విశాలభారతి:**

మునగాల మండలం తహసిల్దార్ గా రామకృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన ఆంజనేయులు బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లా వెళ్ళటంతో ఖాళీగా ఉన్న తహసిల్దార్ పోస్ట్ కు శాశ్వత తహసిల్దార్ గా ఆర్డిఓ కార్యాలయంలో విధులు నిర్వహించిన రామకృష్ణారెడ్డి ని మునగాల తహసిల్దార్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రేషన్ కార్డులో తొలగింపులు, చేర్పుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



# భవిష్యత్ భారతానికి ప్రాథమిక విద్యే పునాది

- **జిల్లా కలెక్టర్ పమేళా సత్పతి**

**విశాలభారతి,కరీంనగర్ :**

పారమిత హెరిటేజ్ స్కూల్ కేంద్రంగా జరుగుతున్న గంగాధర మండల ప్రాథమిక ఉపాధ్యాయుల 5రోజుల వృత్యంతర శిక్షణలో నాలుగవ రోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి ఉపాధ్యాయులు అందరూ శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నింటిని పాఠశాలలలో అనుసరించాలని, తద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి జరిగిందనే విషయాన్ని తల్లిదండ్రులకు చేరవేయాలని సూచించారు. ప్రాథమిక విద్య దేశ భవిష్యత్తుకు పునాది ఈ గురుతర బాధ్యతను గుర్తించి ఉపాధ్యాయులందరూ అంకిత భావం పనిచేయాలని సూచించారు .ఈ విద్యా సంవత్సరంలో మన జిల్లా ప్రాథమిక పాఠశాలల్లో వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టాలని దానికి ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక స్థాయి శిక్షణా మాడ్యూల్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ గంగాధర ఏనుగు ప్రభాకర్ రావు, పారమిత హెరిటేజ్ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా పరిశీలకు జె.వి శ్రీనివాస్, సంపత్, మండల రిసోర్స్ పర్సన్స్ శ్రీను రాధిక, ప్రశాంత్ ,శ్యాం కుమార్, మధు చంద్ర, చెన్నారెడ్డి, అనిల్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వ్యాపారులు నిబంధనలు అతిక్రమించొద్దు

- **రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ తెచ్చుకోవాలి**
- **పంట చేతికొచ్చే వరకు రసీదు భద్రపరుచుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**విశాలభారతి,కరీంనగర్ :**

ఫర్టిలైజర్ వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.కేంద్రంలోని గాంధీ రోడ్డు మార్గంలో పలు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేశారు .ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి విత్తనాల నిల్వ, అమ్మకాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్ కు సూచించారు.బ్లాక్ మార్కెటింగ్ ఆశ్రయించరాదని అన్ని ఎరువులు,విత్తనాలను గరిష్ట చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఎరువులు నిల్వ చేసుకోవాలని సూచించారు. దుకాణంలో ఉన్న ఎరువులు,విత్తనాల ధరలతో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ వెంట తెచ్చుకోవాలని పంట చేతికి వచ్చేవరకు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఏడీఏ కె.రణధీర్ కుమార్,కరీంనగర్ అర్బన్ ఏవో ఎం. హరిత తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్నింటిలో భాగస్వాములు కావాలి

- **జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**

**విశాలభారతి, జమ్మికుంట:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ 2.0 లో భాగంగా మహిళలు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు అయి వార్షిక పురోగతిని సాధించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. జ్యోతి, సీ.ఎల్ ఆర్పీ మంజులలు పరిశీలించి, సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణిలు మాట్లాడుతూ.... మహిళా సంఘంలోని సభ్యులు రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి, జియోట్యాగ్ ద్వారా వాటిని విధిగా సంరక్షించాలన్నారు. మొక్కలు సక్రమంగా పెరిగే విధంగా పూర్తి బాధ్యత సంఘ సభ్యులదే ఉంటుందని అయన అన్నారు.వర్షాకాలంలో కానీ, చలి కాలంలో కానీ, ఎండ కాలంలో కానీ వాటిని సంరక్షించి, వాటి పరిరక్షించాలని అయన పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రానున్న రోజుల్లో నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలో అర్పిలు, సంఘ సభ్యులు, ఈఈ శ్రీ కాంత్, పలువురు పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- **కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు**



**మునుగోడు,విశాలభారతి:**

జూన్ 1న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుఆరేళ్ల సైదులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జూన్ 1వ తేదీన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఈమెగా జాబ్ మేళా జరగనుందని,జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని నిరుద్యోగ యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఆసక్తిగలవారు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లతో జూన్ 1వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు.

# కాప్రా సర్కిల్ చర్లపల్లిలో భారీ అక్రమ నిర్మాణం

- **అనుమతులు లేని అదనపు అంతస్తుల అక్రమ నిర్మాణం.**
- **మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు.**



**కాప్రా,విశాలభారతి:**

కాప్రా సర్కిల్ లోని చర్లపల్లి లో అధికారుల అండతో అక్రమ నిర్మాణం యాదేచ్చగా కొనసాగిస్తున్నారు. అనుమతులు జి ప్లస్ టు ఉండగా అధికారుల అండ మెండుగా ఉండడంతో సదరు అక్రమ నిర్మాణదారుడు యదేచ్చగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నాడు.ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా హైకోర్టు నుంచి అధికారులకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన ఆగని అక్రమ నిర్మాణాలు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు ఎందుకు తీసుకోలేక పోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల అండ నాకు ఉన్నంతకాలం నాకేం ఇబ్బంది లేదన్నట్టుగా పలువురికి చెబుతున్న నిర్మాణదారుడు. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు.ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.





## ఎల్కతుర్తి మండల కేంద్రంలో

# పిచ్చికుక్కల స్వైర విహారం

- **తొమ్మిది మందిపై పిచ్చికుక్క దాడి**
- **గ్రామంలో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు**


**విశాలభారతి,ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో పిచ్చికుక్క నరరూప రాక్షసునిగా స్వైర విహారం చేస్తూ గ్రామస్థులపై ఉన్మాదంగా దాడికి దిగింది. శుక్రవారం ఉదయం నుంచి ఊహించని విధంగా ప్రవర్తించిన ఆ కుక్క, నడిరోడ్డుపై దారినపోయే వారిపై విరుచుకుపడింది. ఈ ఘటనలో మొత్తం 9 మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. దాడిలో గాయపడిన వారు బొజ్జ బ్లెసీనా, అంబాల రాజనర్సు, తంగెళ్లపల్లి ప్రమీల, ఈసంపల్లి ఐలయ్య, మహ్మద్ యాకూబీ, రోషన్ కుమార్, జంగం గణేష్, గోరంటాల రాజమ్మతో పాటు ఒక గుర్తు తెలియని వ్యక్తిగా గుర్తించారు. వీరందరినీ అత్యవసరంగా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన గ్రామంలో కలకలం రేపింది. పిచ్చికుక్క ఉన్మాదానికి గురవుతున్న గ్రామస్తులు భయంతో ఇళ్లకే పరిమితమవుతున్నారు. పంచాయతీ సిబ్బంది అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టగా, గ్రామస్తులు స్వయంగా పట్టి ఆ కుక్కను మట్టుపెట్టారు. పంచాయతీ కార్యదర్శి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల్ని రహదారి మీదకి పంపకూడదని హెచ్చరించారు. గ్రామంలో ఇంకా భయం గుబులుతో ఆందోళన నెలకొంది.

# హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్‌ను గుర్తిస్తున్నాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

చార్మినార్ గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంపై విచారణ కొనసాగుతోందని డీజీపీ డాక్టర్ జితేందర్ తెలిపారు. ప్రభుత్వం కమిటీని నియమించిందని, కమిటీ నివేదిక రాగానే ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన చెప్పారు. నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు ఉంటాయన్నారు. హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్‌ను గుర్తిస్తున్నామని, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. తాజాగా పట్టుబడిన ఉగ్ర కుట్ర సూత్రదారి సమీర్ కేసు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఉగ్ర కుట్రకు ఒక గ్రూపును ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారని, దీనిని కనిపెట్టి విచ్ఛిన్నం చేసినట్లు డీజీపీ వివరించారు. ఛత్తీస్గఢ్ ఆపరేషన్ కేంద్ర బలగాలు మాత్రమే నిర్వహించాయని డీజీపీ డా. జితేందర్ వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటివరకు 300 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మిగిలిన వారు ఇంకెవరైనా ఉంటే లొంగిపోవాలని సూచించారు. మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో గతంలో వరద వచ్చినప్పుడు ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు చేశామన్నారు. వివిధ విభాగాల్లో 1000 మందికి శిక్షణ ఇచ్చినట్లు ఆయన వివరించారు. ఎన్డీఆర్ఎఫ్ స్థాయిలో రాష్ట్రంలో ఎస్డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు.ఇప్పుడు రెండు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశామని డీజీపీ స్పష్టం చేశారు. మిగతా సిబ్బంది శిక్షణలో ఉన్నారని చెప్పారు. వరదలు, విపత్తులు వచ్చినప్పుడు వరద బాధితులను రక్షించేందుకు ఎస్డీఆర్ఎఫ్ పని చేస్తోందన్నారు. ఎస్డీఆర్ఎఫ్ బృందం ఎన్డీఆర్ఎఫ్లోని వివిధ విభాగాలు ఐదు రాష్ట్రాల్లో శిక్షణ పొంది సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని డీజీపీ చెప్పారు. వరదలు వచ్చినప్పుడు ఎస్డీఆర్ఎఫ్ చేపట్టే సహాయ చర్యలపై హుస్సేన్సాగర్ జలాల్లో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అదనపు డీజీలు మహేశ్ భగవత్, సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కమీషన్ల పాలనగా మారింది

- **కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ**
- **కేటీఆర్ ఆరోపణలపై స్పందించిన కాంగ్రెస్**
- **జస్టిస్ ఘోష్ కమిటీ వచ్చే నెల 5న విచారణకు**
- **బీజేపీ, కాంగ్రెస్ కలిసి కాళేశ్వరంపై దుష్ప్రచారం**

**హైదరాబాద్: మేడిగడ్డ**

కాంగ్రెస్ వాళ్లే బాంబులతో పేల్చి ఉండొచ్చన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఘోష్ కమిటీ వచ్చే నెల 5న విచారణకు రావాలని ఇప్పటికే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది. తాజాగా కేటీఆర్ చేసిన ఆరోపణలపై సీబీఐతో విచారణ జరిపించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న సమయంలో సీబీఐకి ఇచ్చే అంశంపై.. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయనిపుణుల సలహాలు తీసుకుంటోంది. మేడిగడ్డ కుంగుబాటుపై మహదేవ్‌పూర్ ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లకు కాంగ్రెస్ వాళ్లే కారణం కావొచ్చని, వాళ్లే బాంబులు పెట్టారన్న అనుమానం కలుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. బ్యారేజీలో కేవలం రెండు చోట్ల పగుళ్లు వస్తే.. ఏదో అయిపోయినట్టు చేస్తున్నారని ఆరోపించారు. గురువారం తెలంగాణభవన్‌లో మీడియాతో జరిపిన ఇష్టాగోష్ఠిలో కేటీఆర్ పలు అంశాలను ప్రస్తావించారు. ''కాసుల కక్కుర్తితో కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలు కూల్చాలని.. మళ్లీ టెండర్లు పిలిచి 20శాతం నుంచి 30శాతం కమీషన్లు తీసుకోవాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి అసలు ఎజెండా. ప్రజాపాలన కమీషన్ల పాలనగా మారింది. కాంగ్రెస్ మంత్రుల కమీషన్ల వ్యవహారం ప్రజల్లోకి వెళ్లడంతో.. వారి దృష్టి మళ్లించేందుకే నోటీసుల పేరిట తమాషాలు చేస్తున్నారు..'' అని ఆరోపించారు. లొట్టపీసు కేసులతో రేవంత్‌రెడ్డి చేసేదేమీ లేదని, ఇప్పటివరకు ఆయన పెట్టిన కేసులన్నీ తేలిపోయాయని వ్యాఖ్యానించారు. విచారణ పూర్తయిందని, నివేదికను సిద్ధం చేశామని జస్టిస్ ఘోష్ చెప్పారని... ప్రభుత్వం మళ్లీ గడువు ఎందుకు పొడిగించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, హరీశ్‌రావులకు కమిషన్ నోటీసులు టైమ్‌పాస్ కోసమేనని పేర్కొన్నారు. అయితే కేసీఆర్‌కు నోటీసులు నేరుగా అందినట్టు సమాచారం లేదని, అందిన తర్వాత ఏంచేయాలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. సుప్రీంకోర్టు సాక్షిగా తేలిపోయింది.. బీజేపీ, కాంగ్రెస్ కలిసి కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్నాయని, నికృష్ట రాజకీయాలకు పాల్పడుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై చేసిన దుష్ప్రచారం సుప్రీంకోర్టు సాక్షిగా తేలిపోయిందని, కాళేశ్వరంపై కూడా నిజం నిలకడగా బయటపడుతుందని చెప్పారు. ''సీఎం రేవంత్‌రెడ్డిలో అపరిచితుడున్నారు. ఆయన మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఒక్క రూపాయి కూడా లేదంటారు. అప్పు కోసం వెళితే అందరూ దొంగల్లా చూస్తున్నారంటారు. అలాంటిది అందాల పోటీల కోసం రూ. 200కోట్లు ఖర్చుపెట్టడం సరైనదేనా?''అని ప్రశ్నించారు. మిస్‌వరల్డ్ పోటీదారులకు మంత్రులు టూరిస్ట్ గైడ్లలా మారారంటూ, సొంగకార్చుకుంటూ అందాల పోటీలో పాల్గొంటున్నారంటూ సీపీఐ నారాయణ విమర్శించారని గుర్తుచేశారు. అకాల వర్షంతో పంటలు దెబ్బతిని, ధాన్యం తడిసి రైతులు కష్టాలు పడుతున్నా.. హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగినా పట్టించుకోని రేవంత్‌రెడ్డి.. అందాల పోటీలకు నాలుగు సార్లు వెళ్లివచ్చారని విమర్శించారు. మిస్ వరల్డ్ ఫ్లెక్సీలో రేవంత్, భట్టి, జూపల్లి ఫోటోలున్నాయని.. వీరిలో మిస్‌వరల్డ్ ఎవరో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
24.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# కోవిడ్ కలకలం డాక్టర్‌కు పాజిటివ్



**మేడిపల్లి,విశాలభారతి;**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి ఒక కోవిడ్19 పాజిటివ్ కేసు నమోదైన విషయాన్ని ధృవీకరించారు. ఈ కేసు వ్యక్తి వివేకానంద నగర్, కూకట్‌పల్లి నివాసం కలిగిన ఒక పల్మనాలజిస్ట్ (శ్వాసకోశ డాక్టర్) కావడం గుర్తించబడింది.ఆ వ్యక్తి ఐదు రోజుల పాటు కోవిడ్ ఐసోలేషన్ నిబంధనలను పాటించారు.కాంటాక్ట్ ట్రేసింగ్ పూర్తయింది మరియు ఇప్పటి వరకు వాళ్ల కుటుంబ సభ్యులు మరియు ఇతరులలో ఎటువంటి లక్షణాలు కనిపించలేదు. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవు, పూర్తిగా కోలుకున్నారు. ఆయనకు నియంత్రణ చర్యలను కొనసాగించమని సూచించబడింది. కుటుంబ సభ్యులు మరియు సన్నిహితులు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉన్నారు.ఎవరైనా జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య శాఖకు తెలియజేయాలని సూచించారు.డాక్టర్ సీ. ఉమా గౌరి గారు ప్రజలకు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని భరోసా ఇచ్చారు. వైద్యఆరోగ్య, శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన సందర్భంలో ప్రజలు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,బస్తీ దవాఖానాలు లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలని సూచించారు.

## జిహెచ్ఎంసి జూనియర్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు



**సికింద్రాబాద్, విశాలభారతి:**

జీహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు.టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న విఠల్ రావు పై అయన కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. భవన నిర్మాణదారుడు వెంకట్ రావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు విట్టల్ రావు పై చర్యలు తీసుకున్నారు. సికింద్రాబాద్ కు చెందిన వెంకట్ రావు భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ నిమిత్తం జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆశ్రయించగా 8 లక్షల రూపాయల లంచం డిమాండ్ చేశారు.రెండు భవన నిర్మాణాల అనుమతుల కోసం ఎనిమిది లక్షల రూపాయలు విట్టల్ రావు డిమాండ్ చేశారు. డిమాండ్ చేసిన విఠల్ రావు నాలుగు లక్షల రూపాయలను సఫిల్ గూడ వద్ద ప్రభుత్వ వాహనంలోనే తీసుకున్నట్లు ఏసీబీ అధికారి శ్రీధర్ తెలిపారు. మేడిపల్లిలోని ఆయన నివాసంతో పాటు నాచారంలోని ప్రైవేట్ కార్యాలయంలో నగదు కోసం సోదాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 4 లక్షల కోసం ఏసిపి విఠల్ రావు వెంకటరావు పై ఒత్తిడి తీసుకువచ్చాడు. నాలుగు లక్షలు ఇవ్వకపోవడంతో టౌన్ ప్లానింగ్ అధికారి విటల్ రావు భవన నిర్మాణ అనుమతుల ఫైళ్లను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. దీంతో బాధితుడు వెంకట్ రావు ఏసీబీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో విఠల్ రావును ప్రశ్నించారు. 8 లక్షల రూపాయలు డిమాండ్ చేసి నాలుగు లక్షలు తీసుకున్నట్లు నిర్ధారణ అయిందని ఏసీబీ అధికారి శ్రీధర్ వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు లంచం అడిగితే తమను సంప్రదించాలని ఆయన సూచించారు.



## నూతన మంచి నీటి పైప్ లైన్ పనులు ప్రారంభం

- **హామీలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

నూతన మంచినీటి పైప్ లైన్ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్లోని బ్లడ్ బ్యాంక్ కాలనిలో నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో కలసి నూతన మంచి నిట్టి పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా డివిజన్లోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంది, రానున్న రోజుల్లో కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్లోని కాలనీలని అభివృద్ధి చేయడమే ముఖ్యం లక్ష్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బానోత్ భాగ్య నాయక్,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మురళీధర్ రెడ్డి, నర్సింహ గౌడ్ ,మల్లేష్ గౌడ్,కళ్యాణ్ యాదవ్, యశ్వంత్ ,రాజేందర్ రెడ్డి, కిషన్ నర్సింహా యాదవ్ మరియు బీజేపీ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, శ్రీకాంత్ తోపాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

- **పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**



**విశాలభారతి,కరీంనగర్ :**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు మహిళా పోలీస్ స్టేషన్ లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించారు.వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు.కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు.బాధితులకు భూమిక ద్వారా అందించే కౌన్సిలింగ్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.రానున్న లోక్ అదాలత్ లో రాజీపడేందుకు వీలున్న కేసులను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పందుల నరసింహ భౌతిక దేహానికి నివాళులు

- కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత
- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు




**మునుగోడు, విశాలభారతి:**

మునుగోడు పట్టణ కేంద్రంలో పందుల నరసింహ చనిపోయిన విషయము తెలుసుకొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి శుక్రవారం 5000 రూపాయలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న పందుల పాండు గిరి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు విస్తరణలో భాగంగా అక్రమ నిర్మాణాల తొలగింపు

- **రోడ్డు విస్తరణ పనులకు వ్యాపారస్తులు సహకరించాలి**
- **మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి**





**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**

యదేచ్చగా ఫుట్ పాత్ ఆక్రమణ రోడ్లపైన వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తులు రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి కుంట్లూరు నుండి పసుమముల ఓఆర్ఆర్ కు వెళ్లే రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు కుంట్లూరు ఏరియాలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకులు మరణించడం చాలా బాధాకరమని.. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి రెండు రోజుల గడువు విధిస్తూ ఖాళీ చేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రత పై రెవెన్యూ మున్సిపల్ పోలీస్ ట్రాఫిక్ ఇరిగేషన్ అధికారులు పరిశీలించి అక్రమంగా రోడ్లపై ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకుండా అక్రమంగా రోడ్లను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్, ఎస్ఐ లక్ష్మీనారాయణ, వనస్థలిపురం ట్రాఫిక్ సిఐ గట్టుమల్లు, ఎస్ఐ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూటాన్‌లో ముల్కనూర్ వాసి ధనశ్రీకు భరతనాట్య అవార్డు

- **తింపు నగర బౌద్ధ ఆలయంలో మెరిసిన కూచిపూడి నర్తకి ధనశ్రీ**



**విశాలభారతి,భీమదేవరపల్లి :**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు రాజు, సంధ్యారాణి దంపతుల కుమార్తె ధనశ్రీ తన భరతనాట్య ప్రతిభతో అంతర్జాతీయ వేదికపై తెలంగాణ కీర్తిని విస్తరించింది. ఇటీవల భూటాన్ రాజధాని తింపు నగరంలోని ప్రముఖ బౌద్ధ ఆలయంలో జరిగిన సాంస్కృతిక మహోత్సవంలో ఆమె కూచిపూడి నాట్య ప్రదర్శన అందరినీ అబ్బురపరిచింది. ధనశ్రీ, హనుమకొండ మయూరి నాట్య కళాక్షేత్రంలో గురువు కుండే అరుణ రాజ్ కుమార్ వద్ద నాట్య శిక్షణ పొందుతోంది. చిన్నతనం నుంచే నాట్యకళపై అభిరుచి పెంచుకున్న ఆమె, ఇప్పటివరకు అనేక రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతగా నిలిచి అవార్డులు అందుకుంది. భూటాన్ ఆలయంలో ఆమె ప్రదర్శన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఆమెకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు" అందజేశారు. ఇది ధనశ్రీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె గురువు అరుణ రాజ్ కుమార్ మాట్లాడుతూ, "ధనశ్రీకి విదేశీ వేదికల నుంచి ఇప్పటికే పలు ఆహ్వానాలు వచ్చాయి. ఆమె భవిష్యత్తులో భారత కళను ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప నర్తకి అవుతుందని ఆశిస్తున్నాను," అన్నారు. ధనశ్రీ ప్రస్తుతం పాఠశాల విద్యను కొనసాగిస్తూ నాట్య కళలో ప్రావీణ్యం పెంపొందించుకుంటోంది. తన విజయానికి తన తల్లిదండ్రుల, గురువు ప్రోత్సాహమే మూలకారణమని ఆమె పేర్కొంది. "భవిష్యత్తులో ఎన్నో అంతర్జాతీయ వేదికలపై భారతీయ నాట్యకళను ప్రదర్శించాలన్నదే నా లక్ష్యం," అని ధనశ్రీ వెల్లడించింది. ఈ పురస్కారం ముల్కనూర్ గ్రామ ప్రజల్లో గర్వాన్ని కలిగిస్తూ, ఆమెకు శుభాకాంక్షల వర్షాన్ని తీసుకొచ్చింది.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

- **పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా**
- **మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**విశాలభారతి,భీమదేవరపల్లి;**

మండలంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి, పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో హనుమకొండ డిసిసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పీసీసీ పరిశీలకులు మక్సూన్, మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. గ్రామ, మండల, బ్లాక్, అనుబంధ సంఘాలకు దరఖాస్తులు స్వీకరించామని, యువత పార్టీలోకి వచ్చి శక్తిని నిరూపించాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ, "తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదు. గత ప్రభుత్వంలో కేవలం 443 డబుల్ బెడ్ రూంలు మాత్రమే ఇచ్చారు. మన ప్రభుత్వం సంవత్సరానికి 3,500 ఇళ్లు ఇస్తోంది. మహిళలకు వడ్డీలేని రుణాలు, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయి" అని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం సీసీ రోడ్లు, తాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని, వంగరలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు కూలగొట్టదని, నిర్మిస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గజ్జల సురేష్, నగరబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు

- **విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.**
- **గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలి.**
- **విడి విత్తనాలతో అధిక ప్రమాదం.**
- **గ్రామాల్లోకి వచ్చి విడి విత్తనాలు అమ్మే వ్యాపారులను, మధ్యవర్తులను నమ్మవద్దు.**
- **కె. నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.**




**సూర్యాపేట,విశాలభారతి:**

నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమౌతున్నారని, అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు, సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగినదని, ఆరుగాలం కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నదని తెలిపారు. విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పీడీ యాక్ట్ తప్పదని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నదని, ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నదని, ముందస్తు తనిఖీలు,రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారించాలని ఎస్పీ అన్నారు.



## ప్రజా పోరాటాల సారధి సీపీఐ

- **సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు.**

**సూర్యాపేట, విశాలభారతి:**

ప్రజల పక్షాన నిలిచి నిరంతర పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ చేస్తుందని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాజీవ్ నగర్ 22వ వార్డు కమిటీ సమావేశం వాడపల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మహాసభల ద్వారా సిపిఐ పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈనెల 25న ఆదివారం కామ్రేడ్ ధర్మభిక్షం భవన్ సిపిఐ ఆఫీస్ నందు సూర్యాపేట పట్టణ 4వ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె వి ఎల్ హాజరవుతున్నట్లు వెల్లడిం చారు. అదేవిధంగా రాజీవ్ నగర్ లోని 22వ వార్డు కమిటీ 16 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రెండవసారి వార్డు కార్యదర్శిగా పెంద్ర కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, పెంద్ర కృష్ణ, వాడపల్లి గోపి, వెంకన్న, పెంద్ర నవీన్, బూర మురళి, పెండ్రాల వెంకన్న, శీను తదితరులు పాల్గొన్నారు.



## హెచ్.ఏ.ల్ పరిశ్రమలలో పనిచేసినందుకు గర్విస్తున్నాం

- కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు
- ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

**కూకట్ పల్లి, విశాలభారతి:**
పదవి విరమణ చేయబోతున్న హెచ్.ఏ.ల్ లో పనిచేస్తున్న కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ కార్యక్రమం హెచ్.ఏ.ల్ కమ్యూనిటీ హాల్ లో పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి టూల్ రూమ్ డిపార్ట్మెంట్ కార్మికులు శాలువాతో సత్కరించి పూలమాల తో శుభాకాంక్షలు తెలిపారు. 43 సంవత్సరాలు హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేశారు.భారత దేశానికి సేవాలందిస్తున్న త్రివిధ దళలలకు ఎయిర్ క్రాఫ్ట్స్ అందిస్తున్న హెచ్.ఏ.ల్ పరిశ్రమల లో కార్మికుడిగా పనిచేసినందుకు దేశానికి సేవ చేసే అవకాశం దొరికినందుకు గర్వ పడుతున్నామని అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఏ.ల్ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు,సీనియర్ మేనేజర్ రాజాప్రశాంత్, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, క్రాంతికుమార్, నవీన్, ముజీబ్,సత్యనారాయణ, చలం,సుదర్శన్,శ్రీకాంత్, శివ, రవిసుందర్, రాజ్ కుమార్ గౌడ్, లక్ష్మణ్ రాజు, సతీష్, విద్యాసాగర్,బాల్చందర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

- సుప్రీం కోర్టులో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ వినతి



**ఎల్బీ నగర్,విశాలభారతి:**
న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపుల నేపథ్యంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని మరియు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ, లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పొన్నం రవీందర్ , జాతీయ అధ్యక్షుడు కృష్ణస్వామి నేతృత్వంలో న్యాయవాదుల బృందం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పొన్నం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ "న్యాయవాదులు న్యాయవ్యవస్థలో మూలస్తంభాలుగా ఉన్నా, వారిపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న దిశగా ఉన్నాయి. న్యాయవాదుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో సుప్రీం కోర్టు మధ్యస్థంగా వ్యవహరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలి." అని పేర్కొన్నారు.జాతీయ అధ్యక్షుడు కృష్ణస్వామి మాట్లాడుతూ "ఇది కేవలం న్యాయవాదుల కోసం మాత్రమే కాదు, న్యాయ వ్యవస్థను మెరుగుపరచడానికి, ప్రజలకు న్యాయం అందే మార్గాన్ని రక్షించడానికీ చేపట్టిన ఉద్యమం" అని వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీకాంత్, రాజ్ కుమార్, మరియు వివిధ రాష్ట్రాలకు చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా పిసిసి మాజీ కార్యదర్శి,ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ బంజారాహిల్స్ లోని మంత్రి నివాసానికి వెళ్లి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్బీనగర్ విశాల భారతి



## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ పుష్ప నగేష్ వినతి

**పటాన్ చెరు,విశాలభారతి:**
రామచంద్రపురం డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ జోనల్ కమిషనర్ హేమంత్ కు విజ్ఞప్తి చేశారు. శేరిలింగంపల్లిలోని జోనల్ కమీషనర్ కార్యాలయం లో జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కాడే సహదేవ రావు కార్పొరేటర్లతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగులో రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పుష్ప నగేష్ పాల్గొన్నారు. అనంతరం జోనల్ కమిషనర్ కు ఆమె వినతి పత్రం అందజేశారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మీట్ మార్కెట్, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, సీసీ రోడ్లు, బలవిహార్ పార్కులో లైటింగ్, గ్రీనరీ, హిందూ స్మశానవాటిక అభివృద్ధి, ముస్లిం స్మశాన వాటిక వద్ద కాంపౌండ్ వాల్, రాయసముద్రం వద్ద ఉన్న నాగులమ్మ గుడి వద్ద రిటైనింగ్ వాల్, మయూరి నగర్ ట్రయాంగిల్ పార్కులో లైటింగ్, ఇతర అభివృద్ధి పనులపై కార్పొరేటర్ పుష్ప నగేష్ జోనల్ కమిషనర్ తో చర్చించారు, వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## ఘనంగా రాందేవ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, విశాలభారతి:**
రాందేవ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు గురువారం రోజు ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి సీనియర్ జర్నలిస్ట్ ఉద్యమకారుడు విద్యా వెంకట్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ,రామారావు,సముద్రాల కిరణ్, రాకేష్, స్థానిక రాజకీయ నాయకులు మేకల మైఖేల్ తదితరులు కలిసి శాలువతో సత్కరించి పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించినా శుభ్రత శూన్యం

- సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయండి
- భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి






**పటాన్ చెరు,విశాలభారతి**
డివిజన్ పరిధిలో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఫలితం లేకుండా పోయిందని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. సిసి రోడ్ల కోసం నిధులు మంజూరు చేయాలని ఆమె జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ ను కోరారు. శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె భారతి నగర్ డివిజన్ పరిధిలోని సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రీన్ వేస్ట్ వ్యర్థాలు లిఫ్టింగ్ చేయడం లేదని, డివిజన్ పరిధిలో బాబ్కాట్ కొరత ఉందని తెలిపారు. మార్క్స్ సొసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలంలో రోడ్డుకిరువైపులా చెత్తచెదారం పేరుకుపోయి దుర్గంధభరితమైన వాసన వస్తుందని చెప్పారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా గతంలో శుభ్రం చేయించిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఈ విషయంలో భేల్ యాజమాన్యంతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చైన్ లింక్ మెష్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఎల్ఐజీ కాలనీ, అన్నమయ్య ఎనక్లేవ్ లో సిసి రోడ్డు పనుల కోసం సుమారు 80 లక్షల రూపాయలు పనులకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో నిధులు మంజూరు చేయడంతో పాటు డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జోనల్ కమిషనర్ హేమంత్ హామీ ఇచ్చారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఈఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కే.భారతికి డాక్టరేట్



**విశాలభారతి,ఓయూ:**
డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగంలో కే. భారతి కొటికలపూడికి డాక్టరేట్ డిగ్రీ లభించింది. డీన్, ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, ప్రొఫెసర్ కే.రాణి రజిత మాధురి పర్యవేక్షణ లో 'ఎ స్టడీ ఆఫ్ మైథాలజీ రీటెల్లింగ్స్ విత్ రిఫరెన్స్ టు సీతాస్ కారెక్టర్' అనే అంశం పై పరిశోధనకు భారతి కి డాక్టరేట్ లభించింది. తన పరిశోధన అంశాలను సహేతుకంగా వివరించి భారతి డాక్టరేట్ పట్టా కి అర్హత సాధించారని విశ్వవిద్యాలయ కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ బీ. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సి.వి.ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ లో ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేస్తున్న శ్రీమతి భారతిని, డైరెక్టర్ ఆఫ్ అకడెమిక్స్, బీఆర్ఏఓయు, ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి, మరియు సి.వి.ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, డాక్టర్ రామ మోహన్ రెడ్డి అభినందించారు.



## రాక్ ఆర్టిస్ట్ కి ఘన సత్కారం

**విశాలభారతి, ఓయూ:**
ఓయూ లైబ్రరీ కాంట్రాక్ట్ ఉద్యోగి ఇస్లావత్ వెంకన్న (రాక్ ఆర్టిస్ట్ ) ను శుక్రవారం ఓయూ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఇటీవల హర్యానా ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన చిత్రాలు రాళ్ల మీద వేస్తున్నందుకు ఇస్లావత్ వెంకన్నకు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసిన సందర్భంగా ఓయూ లైబ్రరీలో డాక్టర్ అచల మునిగల లైబ్రేరియన్ ఆధ్వర్యంలో ఓయూ విద్యార్థులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగస్తులు మరియు ఓయూ విద్యార్థులు రాజేందర్ ,నరేందర్, సందీప్,ప్రదీప్,రమేష్,విజయ్,పాల్గొన్నారు.

## నరమేధాన్ని ఆపాలి

- మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి.
- ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట,విశాలభారతి:**
చత్తీస్ గడ్ లో కేంద్ర బలగాలు చేపట్టిన నరమేధాన్ని తక్షణమే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చత్తీస్ఘడ్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్కౌంటర్ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చర్చలకు తాము సిద్దమేనని మావోయిస్టులు పదేపదే చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం, చత్తీస్ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టి అమానవీయంగా మావోయిస్టులను తుడిచిపెట్టే విధానాన్ని అనుసరిస్తున్నాయని విమర్శించారు. పైగా ప్రధాని, హోంమంత్రి ప్రకటనలు ఎన్కౌంటర్పై హర్షం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయల తో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## అనుమానాస్పద స్థితిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి

- ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**
అనుమానస్పద స్థితిలో ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా గురజాల గ్రామానికి చెందిన నాగిరెడ్డి (32), రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధి మంగళ్ పల్లి లోని భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే నాగిరెడ్డి అదే కాలేజీలో పనిచేసే శివకృష్ణారెడ్డి అనే వ్యక్తితో కలిసి ఓ హాస్టల్ లో ఒకే రూమ్ లో అంటున్నారు. కాగా ఆ హాస్టల్ లో శుక్రవారం నాగిరెడ్డి అనుమానాస్పద స్థితిలో రూమ్ లో చనిపోయి ఉన్నాడు. దీంతో సమాచారం అందుకున్న మృతుడి బావమరిది వెంకటకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగిరెడ్డి మూడు నెలలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడని, గత కొంత కాలంగా మద్యానికి బానిసైనట్లు ఫిర్యాదు లో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తదుపరి వివరాలు పోస్టుమార్టం నీవేదిక అనంతరం పూర్తిగా వెల్లడిస్తామని సీఐ తెలిపారు. బాడీ ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## దేశం కోసం ప్రాణాలు అర్పిస్తాం

- బౌద్ధనగర్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్

**సికింద్రాబాద్,విశాల భారతి :**
ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీకి , త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ వారికి సంఘీభావంగా సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్ట నుండి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. యుద్ధంలో మరణించిన సైనికులకు నివాళులు అర్పిస్తూ, పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన రీతిలో బుద్ధి చెప్పి ప్రపంచ దేశాల మన్ననలను పొందిన మన సైనిక సిబ్బందికి.మన భారత ప్రధాని నరేంద్ర మోడికి అభినందనలు తెలియజే స్తూ సెల్యూట్ ఫర్ ఆర్మీ కార్యక్రమం లో భాగంగా పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని బౌద్ధనగర్ డివిజన్ కు సంబంధించి సంఘీభావంగా అన్ని వర్గాల ప్రజలు యువత మహిళలు పలు సంఘాలు కార్మికులు స్వచ్ఛంద సంస్థలు కాలనీ అసోసియేషన్స్ వారు పాల్గొనడం జరిగిందని సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు. దేశ రక్షణలో మేము సైతం సిద్ధమని ముందుకు వచ్చి శుక్రవారం సాయంత్రం పార్సిగుట్ట సున్నం బట్టి నరేంద్ర బుక్ షాప్ నుండి పార్సిగుట్ట చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పిస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు,సత్యనారాయణ,వివిఎస్ రాజు,దత్తు,లడ్డు,చైతన్య, సంపత్,శ్యామ్,రాజు, సతీష్,బస్తీ వాసులు పాల్గొన్నారు.



# ఘనంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**నూతనకల్, విశాలభారతి:**

రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు నూతనకల్ మండలంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వీరన్న, బండపల్లి సాగర్ గౌడ్, చంద్రారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, భూరెడ్డి సంజీవరెడ్డి, కొల్లు జనార్ధన్ రెడ్డి, ఇమ్మారెడ్డి దామోదర్ రెడ్డి, నకిరేకంటి వెంకన్న, గాజుల వెంకటయ్య, బత్తుల నాగమల్లు, పగిళ్ల అశోక్ రెడ్డి, పసుల అశోక్ యాదవ్, గోరుగంటిరామచంద్రరావు, ఇమ్మారెడ్డి దయాకర్ రెడ్డి, మర్రి శీను, నకరెకంటి మధు, కందుకూరి శ్రీకాంత్ ,భూరెడ్డి మధుసూదన్ రెడ్డి, కోటిరెడ్డి, వేల్పుల వెంకట మల్లు, మన్నెం పరమేష్, బండపల్లి మహేష్, జటంగి గణేష్ యాదవ్, బోల్క సైదులు యాదవ్, గుండగాని విజయ్ కుమార్, బూడిద మల్లయ్య, బండపల్లి శ్రీరాములు, నెల్లూట్ల సైదులు ,బండపల్లి చందు, బయ్య గణేష్, మరికంటి అశోక్, బుల్లేష్, గాజుల సురేందర్, బండపల్లి లింగయ్య, పిట్టల సైదులు, కారింగుల రవి, ఉప్పుల సతీష్, తదితరులు పాల్గొన్నారు



# ట్రాఫిక్ రూల్స్‌పై సరైన అవగాహన కలిగి ఉండాలి

- భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య

**మణుగూరు, విశాలభారతి:**

స్కూల్స్, కాలేజీలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్కూల్ బస్సు ఫిట్నెస్ ఇతర భద్రతా విషయాలలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య శుక్రవారం నాడు భద్రాచలం యూనిట్ కార్యాలయంలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. స్కూల్ బస్సులు కాలేజీ బస్సులు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. నియమ నిబంధన పాటించాలని స్కూల్ బస్సు ఫిట్నెస్ గా ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ సమయానికి రెన్యువల్ చేయించుకోవాలని మద్యపానం, సెల్ ఫోన్ డ్రైవింగ్ కి దూరంగా ఉండాలని ట్రాఫిక్ రూల్స్ పై సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన డ్రైవర్లకు తెలిపారు. తమ విజ్ఞప్తి పరిశీలించి డ్రైవర్లకు స్కూల్ బస్సు నడపటం మరియు విద్యార్థుల రక్షణకు సంబంధించి స్కూల్ బస్సులు తగు జాగ్రత్తలతో నడపాలని డ్రైవర్లకు అవగాహన కల్పించడం పట్ల మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు క్లీనర్లకు చట్టబద్ధంగా రావాల్సిన వేతనాలు మరియు ఇతర సౌకర్యాలకు సంబంధించి కూడా అధికారులు స్పందించి న్యాయం చేయాలి కోరారు.




# దేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన త్రివిధ దళాలకు సెల్యూట్

**నారాయణపేట, విశాలభారతి:**

మనం సైతం దేశం కోసం సైనికులకు వందనం అనే ప్రత్యేక కార్యక్రమంతో నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం తిరంగా ర్యాలీని నిర్వహించారు. చౌక్ బజార్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు జాతీయ జెండాలు చేతబట్టి భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. పహాల్గం ఉగ్రదాడికి ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారతదేశ శక్తి సామర్థ్యాలను చాటి చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణ ప్రథమ కర్తవ్యంగా భావించి ఆపరేషన్ సిందూర్ పేరుతో చేసిన దాడి భారతదేశం వైపు కన్నెత్తి చూడాలంటేనే ఇతర దేశాలు పలుసార్లు ఆలోచించేలా చేశారన్నారు. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో అమాయక యాత్రికులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా పిఓకే భారత్ కే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమం వల్ల మేమంతా మీ వెన్నంటి ఉంటామని సైనికులకు పేట ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సత్య యాదవ్, రతంగ పాండు రెడ్డి, శ్రీనివాసులు, పి వినోద్, నందు నామాజీ, రఘురామయ్య గౌడ్, సత్య రఘుపాల్, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య, ఆంజనేయులు (ఆర్మీ), పుర ప్రముఖులు, యువకులు తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ ఆత్మహత్య

**మద్దూర్, విశాలభారతి:**

దమ్మాయిపల్లి గ్రామం కోయిలకొండ మండలానికి చెందిన రామచంద్రయ్య (42) మద్దూరులో శ్రీవెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్ నడుపుతూ జీవిస్తూ ఉండేవాడు. అయితే గతంలో కోస్గి పట్టణ కేంద్రంలో డయాగ్నస్టిక్స్ సెంటర్ పెట్టినపుడు నష్టం వచ్చింది. ప్రస్తుతం మద్దూర్ లో ఉన్న డయాగ్నస్టిక్ సెంటర్ లో కూడా నష్టం రావడం వలన తాను చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపంతో ఈరోజు ఉదయం 9:30 గంటలకు మద్దూరులో తను అద్దెకు ఉంటున్న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని యొక్క తమ్ముడు వరద సత్యం యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం గురించి నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
24.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారెడ్డి

**కోదాడ, విశాలభారతి:**



మునగాల మండలం తహసిల్దార్ గా రామకృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన ఆంజనేయులు బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లా వెళ్ళటంతో ఖాళీగా ఉన్న తహసిల్దార్ పోస్ట్ కు శాశ్వత తహసిల్దార్ గా ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహించిన రామకృష్ణారెడ్డి ని మునగాల తహసిల్దార్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రేషన్ కార్డులో తొలగింపులు, చేర్పుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.







# రేవంత్ రెడ్డి ఇందిరమ్మ తరహా పాలన

- కాంగ్రెస్ హయాంలో వేగంగా ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- ముఖ్యమంత్రి జహీరాబాద్ పర్యటనకు హాజరు
- హెలిప్యాడ్ వద్ద సిఎంకు స్వాగతం పలికి నీలం



**పటాన్ చెరు, విశాలభారతి**

మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రగతిని మరింత ముందుకు తీసుకొని వెళుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఆయా కార్యక్రమాలలో మంత్రులు దామోదర రాజనరసింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, లక్షికాంత్ రావు, మదన్ మోహన్ రావు, మాణిక్ రావు, టీజీఐఐసి చైర్మన్ నిర్మలా రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, స్థానిక ఇంచార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్ గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. జహీరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన బసవేశ్వర విగ్రహంతో పాటు కేంద్రీయ విద్యాలయ ప్రారంభోత్సవం, మహిళా స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభం, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఆయన, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలన గుర్తు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆనాడు ఇందిరమ్మ దయతో ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి మరిన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు.



# సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ గుర్తుకు రావాలి

- హెడ్ కానిస్టేబుల్ నారాయణ

**నారాయణపేట, విశాలభారతి:**

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాగళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా కేంద్రంలోనీ ఓల్డ్ బస్టాండ్ సావర్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ నారాయణ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్లైన్ రుణ యాప్స్ నుండి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని, చైన్ మార్కెటింగ్ కి దూరంగా ఉండాలని, సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ ఉండరాదని, అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930,100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువకులు, ట్రాఫిక్ పోలీసులు, పట్టణ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.




# బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, విశాలభారతి:**

శుక్రవారం విసి హాల్లో డిసిసి సమావేశానికి చైర్మన్ గా జిల్లా కలెక్టర్, కన్వీనర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ వ్యవహరించారు. ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 2024-25 మార్చి 2025 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 2514.18 కోట్లతో వృద్ధి. ఇది వార్షిక ప్రణాళికలో 76.93 శాతం, మే సెగ్మెంట్ సంబంధించి 153.92 కోట్లతో 61.04 శాతం ప్రగతి మరియు ప్రాధాన్యత రంగానికి 2070 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్ డి ఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రదాన్యత రంగాలయిన అగ్రికల్చర్, ఎంఎస్ ఎం ఈ రంగాలకు త్వరిత గతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్బిఐ నుండి ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ నుండి డి డి ఎం షణ్ముఖ చారి, ఎస్బిఐ ఏజీఎం రామూర్తి, టి జి బి రీజనల్ మేనేజర్ సత్యనారాయణ, యు బి ఐ నుండి శ్రీ శ్రీనివాస మూర్తి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు పాల్గొని వివిద సమస్యలపై చర్చించి తగు నిర్ణయలు తీసుకున్నారని ఎల్ డి ఎం విజయ్ కుమార్ తెలిపారు. వార్షిక ఋణ ప్రణాళికా 202526 గాను 4204.49 కోట్ల ఋణ లక్ష్యంతో ఏసీపి 202526 పుస్తక ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జరిగినది. ఇందులో రైతులకు పంట రుణాలు 2195.07, వ్యవసాయ ఇతర మౌలిక సదుపాయాలకి 1275.87, మొత్తంగా వ్యవసాయ రంగానికి 3470.93, స్వయం సహాయక సంఘాలకు సూక్ష్మ తరహా పరిశ్రమలకు 148, చిన్న తరహా పరిశ్రమలకు 162.30 అనగా మొత్తంగా ఎం ఎస్ ఎం ఈ రంగానికి 310.30, ఇతర వ్యవసాయేతర రంగాలకు 52.24 ఋణాలు మంజూరు చేయాలని నిర్దేశించారు అనగా మొత్తం ప్రాధాన్యత రంగాలకు 3833.48 కోట్లు వరకు రుణాలు మంజూరు చేయాలని ఋణ ప్రణాళిక నిర్దేశించడం జరిగినది. రాజీవ్ యువ వికాసం ఫ్లాగ్షిప్ ప్రోగ్రాం ఉన్నందున బ్యాంక్ సిబ్బంది సహకరించలని కలెక్టర్ కోరారు.

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్
- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం

**నారాయణపేట, విశాలభారతి:**

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ విసి హాల్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఎస్సీ 9, ఎస్టి 6, పీహెచ్సీ 1 లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీలో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం భరత్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్, ఏఈ వెంకటకృష్ణారెడ్డి, లేబర్ శాఖ తరపున తిలక్, డి ఎఫ్ ఓ సురేష్ రెడ్డి, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ నరేష్, ఈ ఈ సురేష్ బాబు, యన్.యోగేంధర్ ఫ్యాక్టరీస్, కిరణ్ కుమార్, రోహిన్, సయ్యద్ జహీర్, రామ్ జి సబ్ రిజిస్టర్, జి. మేఘ గాంధీ ఆర్.టి.ఓ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



cinema updates

# అందాల రాక్షసిలా అనసూయ

గ్లామర్‌కు మరో పేరు అనసూయ అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. టెలివిజన్ షోలకు యాంకర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఆమె, ఇప్పుడు సినిమాల్లో హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, సూపర్ గ్లామరస్ ఇమేజ్‌తో వెలుగొందుతోంది. లేటెస్ట్ గా అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన తాజా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పుష్ప చిత్రంలోని దాక్షాయణి పాత్రతో మంచి గుర్తింపు పొందిన అనసూయ, ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచాన్ని మరో మెట్టు ఎక్కిస్తూ దర్శనమిచ్చింది. ఈ సారి అనసూయ ఫుల్ బ్లాక్ థీమ్‌లో ఉండే బ్లౌజ్, పుష్పగుచ్ఛాల డిజైన్‌తో ఉన్న ఫ్లోరల్ చీరతో మెరిసింది. నైట్ లైట్స్‌లో ఆమె కరెంట్ కట్‌లా మెరిసిపోయింది. ప్రత్యేకంగా ఆమె పెట్టుకున్న గ్రీన్ నోస్ రింగ్, డిఫరెంట్ హెయిర్ స్టైల్‌తో అందరూ సూపర్ గ్లామర్ అని కామెంట్లు చేస్తున్నారు. ఫోటోషూట్‌లో అనసూయ చేసిన పోజులు బోల్డ్‌గా, సెన్సేషన్‌గా ఉండటంతో నెటిజన్స్ ఆకర్షితులయ్యారు. ఆమె స్టైల్, కాన్ఫిడెన్స్‌కి మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు. అనసూయ కెరీర్ విషయానికొస్తే, 'క్షణం' సినిమా ద్వారా తన నటనకు మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ టాలెంటెడ్ యాక్ట్రెస్, 'రంగస్థలం' సినిమాలో రంగమ్మత్త పాత్రతో మరో లెవెల్ కు వెళ్ళింది. ఆ తర్వాత 'పుష్ప'లో దాక్షాయణిగా రఫ్ అండ్ టఫ్ రోల్ చేసి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. టీవీ యాంకరింగ్‌లో వచ్చిన అనుభవాన్ని సినిమాల్లో ఉపయోగిస్తూ, బోల్డ్ గా ఉండే పాత్రలను ఎంచుకుంటూ ముందుకెళ్తోంది. ఇప్పుడు సోషల్ మీడియాలోనూ అనసూయ అంతే యాక్టివ్. ఎప్పటికప్పుడు ఫ్యాషన్‌కి సంబంధించిన ఫోటోషూట్లు, రీల్స్ షేర్ చేస్తూ ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ముఖ్యంగా ఈ కొత్త ఫోటోషూట్‌లో అనసూయ చూపించిన బోల్డ్ లుక్ చూసిన అభిమానులు 'అందాల రాక్షసిలా ఉంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికే తన నటనతో సినిమాల్లో విలక్షణ గుర్తింపు తెచ్చుకున్న అనసూయ.. ఇప్పుడు ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇస్తూ మరోసారి ఫ్యాన్స్‌ని ఊపేస్తోంది.



# ది రాజసాబ్ టీజర్‌పై అప్‌డేట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ కామెడీ హారర్ థ్రిల్లర్ 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనకిది తొలి పాన్ ఇండియా మూవీ అండ్ భారీ బడ్జెట్ సినిమా కూడా. అంతే కాకుండా భారీ స్టార్‌తో మారుతి చేస్తున్న ఫస్ట్ మూవీ కూడా ఇదేయ కావడం గమనార్హం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి.విశ్వప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రభాస్ తన కెరీర్‌లో తొలి సారి చేస్తున్న కామెడీ హారర్ థ్రిల్లర్ మూవీ ఇది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యాడ్‌మ్యాన్ సంజయ్‌దత్ కీలక పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. నయనతార స్పెషల్ సాంగ్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దాదాపుగా ఎండింగ్ దశకు చేరుకుంది. ఇటీవలే హైదరాబాద్‌లో కీలక సన్నివేశాల చిత్రీకరణ మొదలు పెట్టారు. వెకేషన్ కోసం ఇటలీ వెళ్లిన ప్రభాస్ కూడా తిరిగి ఈ షూటింగ్‌లో పాల్గొననున్నారు. సంజయ్ దత్‌పై ఇటీవలే షూటింగ్ మొదలైంది. ఇదిలా ఉంటే ఈ మూవీ షూటింగ్‌తో పాటు టీజర్ రిలీజ్ గత కొన్ని రోజులుగా వాయిదా పడుతూ వస్తోంది. ఎట్టకుపలకు బ్యాలెన్స్ షూటింగ్ స్టార్ట్ కావడంతో టీజర్ రిలీజ్‌పై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే యువ నిర్మాత ఎస్‌కెఎన్ ఈ మూవీ టీజర్ రిలీజ్‌పై క్రేజీ అప్ డేట్ ఇచ్చేశారు. మరో రెండు వారాల్లో టీజర్ రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని ప్రకటించారు. టీజర్ రిలీజ్‌కు అన్నీ సెట్ అయ్యాయని, టీజర్ వచ్చేస్తోందని, మారుతి కూడా హామీ ఇచ్చారని ఎస్‌కెఎన్ చెప్పడంతో ప్రభాస్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజా సాబ్ టీజర్ కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నామని ఫ్యాన్స్ సోషల్ మీడియమా వేదిగా గత కొంత కాలంగా రచ్చ చేస్తున్న విషయం తెలిసిందే. తాజా అప్ డేట్‌తో వారిలో సంబరాలు మొదలయ్యాయి. ఇప్పటికైనా టీజర్ రిలీజ్‌పై అప్ డేట్ వచ్చినందుకు ఆనందంగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్‌లు పెడుతున్నారు. ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. సినిమా షూటింగ్ ఆలస్యం కావడంతో ఓటీటీ డీల్ కూడా ఇంకా పూర్తి కాలేదని తెలిసింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.